క్లుప్తంగా

నరసన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



పుట్టకొండలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న గ్రామస్తులు, సిబ్బంది

పెదపూడి: పుట్టకొండ గ్రామంలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 11 నెలల హుండీ ఆదాయం రూ.1,006,276 వచ్చిందని ఆలయ ఈఓ సీహెచ్ వెంకటరమణమూర్తి తెలిపారు. ఆలయంలో స్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు దేవదాయ ధర్మదాయశాఖ ప్రత్యేక అధికారి డి.శ్రీనివాసు పర్యవేక్షణలో బుధవారం జరిగింది. 13 ఫిబ్రవరి 2023 నుంచి ఇప్పటి వర కూ హుండీ ఆదాయం నిబంధనల ప్రకారం లెక్కించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి వల్లు వెంకటరమణ, గ్రామ పెద్దలు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

మహిళా శక్తితోనే మెరుగైన సమాజం



రాజానగరం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద అవగాహన కార్యక్రమం

రాజానగరం: మహిళా శక్తితోనే మెరుగైన సమాజం నిర్మితమవుతుందని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ మీరా అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో బాలికల సంరక్షణ, విద్యాభివృద్ధి, సామాజిక ఎదుగుదల అనే అంశాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బాలికల హక్కులు, బాధ్యతలతోపాటు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. సైబర్ భద్రతపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. హెచ్ఎం పి.నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు




బలభద్రపురంలో ట్యాబ్‌లు అందజేస్తున్న పద్మావతి

బిక్కవోలు: రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని జిల్లా మహిళ సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ రొంగల పద్మావతి అన్నారు. బుధవారం బలభద్రపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు రూ.33వేలు విలువైన బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందుస్తున్నారన్నారు. సర్పంచ్ బుంగా రామారావు, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్స్, స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లమిల్లి భాగ్యలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లమిల్లి లక్ష్మణరెడ్డి, పంచాయతీ పాలకమండలి సభ్యురాలు కర్రి రుక్మిణికుమారి, హెచ్ఎం ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో సేవలు



కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వీఆర్వో, సెక్రటరీలకు శిక్షణ ఇస్తున్న ప్రసాద్

మధురపూడి: ప్రజా సేవలను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, వీటిపై ఉద్యోగులు అవగాహన పెంచుకోవాలని సబ్ రిజిస్ట్రార్ ఐహెచ్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన జగనన్న ఇళ్ల స్థలాలు, ఇళ్లకు రిజిస్ట్రేషన్ కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులకు కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిందన్నారు. వీటికి గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు లిపారు. ఈ తరగతులు రెండు రోజుల పాటు సాగుతాయన్నారు. ఇక నుంచి రిజిస్ట్రేషన్ సేవలను సచివాలయాల నుంచి పొందవచ్చన్నారు. ఇసిస్టెంట్ రిజిస్ట్రార్ షాజహాన్, వీడీఓలు చిన్నా, కుమారి, వీఆర్వో మురళీ, జానీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



కాటవరం వద్ద సిమెంట్ రోడ్డు



ముగ్గళ్లలో వేగంగా జరుగుతున్న కల్వర్టు పనులు

ఇక రయ్ రయ్..

- పూర్తి కావొచ్చిన రోడ్డు విస్తరణ
- అందంగా రాజమహేంద్రవరం-సీతానగరం రోడ్డు
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితో సాకారం

సీతానగరం: ఇక రయ్ రయ్ అంటూ ప్రయాణం సాగనుంది.. బండెక్కితే సాఫీగా వెళ్లేందుకు మార్గం సుగమమవుతోంది.. అతి త్వరలోనే ప్రజల కల సాకారం అవుతోంది. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రాజమహేంద్రవరం- సీతానగరం ఆర్అండ్‌బీ రోడ్డు ప్రస్తుతం సుందరంగా తయారవుతోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఫలితంగా నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ పనులు పూర్తి కావొచ్చాయి. గతంలో రాజమహేంద్రవరం నుంచి కాటవరం వరకూ ఏడు మీటర్లు రోడ్డు, కాటవరం నుంచి సీతానగరం వరకూ 5.50 మీటర్ల రోడ్డు ఉండేది. మండల ప్రజలు ఊహించని విధంగా ఎమ్మెల్యే రాజా కాతేరు నుంచి సీతానగరం వరకూ 18.2 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్ల రోడ్డు పనులకు రూ.70 కోట్లు తీసుకువచ్చాయి. ఈ పనులు పూర్తవుతున్నాయి. అయితే ఇంకా అదనపు పనులకు మరో రూ.34 కోట్లు అవసరం అవుతుండడంతో విషయాన్ని సీఎం జగన్ దృష్టికి ఎమ్మెల్యే రాజా తీసుకెళ్లారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల వద్ద రాత్రి సమయాల్లో సిమెంట్ రోడ్డు పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించారు.

సీసీ రోడ్లు.. ప్రగతికి బాటలు

కాతేరు నుంచి సీతానగరం వరకూ గ్రామాల వద్ద సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి, డ్రైన్లు వేశారు. సిమెంట్ రోడ్డు 10.5 కిలోమీటర్లు ఉంటుంది. మిగిలింది తారు రోడ్డు వేశారు. రోడ్డు పనులు రఘుదేవపురం శివారు వరకూ పూర్తయ్యాయి. మిగిలిన రఘుదేవపురం వద్ద స్థానికుల అంగీకారంతో రోడ్డు విస్తరణ వేగవంతంగా జరుగుతుంది. గ్రామాల్లో సిమెంట్ రోడ్డు వేసిన చోట అడుగున్నర వెడల్పుతో డివైడర్లు ఏర్పాటు చేస్తున్నారు. తారురోడ్డు ఉన్న ప్రాంతంలో డివైడర్లుగా తొమ్మిది అంగుళాల ఎత్తున సిమెంట్‌తో కట్టి మధ్యలో నాలుగు అడుగుల్లో మట్టి వేసి, మొక్కలను పెంచనున్నారు.

కల్వర్టులు.. బ్రిడ్జిలు

కాతేరు నుంచి సీతానగరం వరకూ అవసరమైన చోట్ల పైపు కల్వర్టు పూర్తయ్యాయి. డైవర్షన్ రోడ్లు ఏర్పాటు చేసి ముగ్గళ్ల, రాపాక, మునికూడలి, రఘుదేవపురం వద్ద స్లాబ్ కల్వర్టుల పనులు వేగవంతంగా చేస్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. అలాగే రోడ్డు విస్తరణతో విద్యుత్ స్తంభాలు రహదారికి మధ్యలో వచ్చాయి. వీటిని తొలగించి రోడ్డు పక్కన వేయడానికి రూ.7.84 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. విద్యుత్ శాఖకు రోడ్డు కాంట్రాక్టర్ రూ.5.80 కోట్లు చెల్లించి విద్యుత్ స్తంభాలు తొలగించారు. మిగిలిన నగదు చెల్లించి సీతానగరం, తొర్రేడు, రఘుదేవపురంలలో స్తంభాలు మార్చాల్సి ఉంది.

ఊహించని విధంగా..



కాతేరు- సీతానగరం నాలుగు లైన్ల రోడ్డు అవుతుందని ఊహించలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఫలితంగా నాలుగు లైన్ల రోడ్డుకు నిధులు రాబట్టారు. రోడ్డు పనులు పూర్తి కావచ్చాయి. గతంలో రాజమహేంద్రవరం వెళ్లాలంటే భయపడేవాళ్లం. ఇప్పుడు చక్కగా వెళ్లి రావచ్చు. ఎమ్మెల్యే రాజా సేవలు ఎప్పటికీ మరిచిపోలేం.

– చిర్రపూరి మధుసూదనరావు, సీతానగరం

గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో..



గత ప్రభుత్వాలు రోడ్డు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన తక్షణమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తెలిపి నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఎనలేనిది. కాతేరు నుంచి సీతానగరం వరకూ నాలుగు లైన్ల రోడ్డు పనులు పూర్తి కావచ్చాయి. ఇక మీదట సుఖవంతంగా ప్రయాణం సాగించవచ్చు.

– సాదె చంటిబాబు, ముగ్గళ్ల

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- 'నన్నయ' వీసీ ఆచార్య పద్మరాజు
- నియోజకవర్గ స్థాయిలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న వీసీ పద్మరాజు, పక్కన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జేసీ తేజభరత్

రాజానగరం: జీవితంలో గెలుపు, ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. వెలుగుబందలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్రీడా మైదానంలో 'ఆడుదాం ఆంధ్ర' నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహాన్ని అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని, భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను విశ్వవ్యాప్తం చేసే దిశగా ఎదగాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎన్.తేజభరత్ మాట్లాడుతూ ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన క్రీడాకారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ఆర్డీఓ ఎ.చైత్రవర్షిణి, తహసీల్దార్ ఎస్.పవన్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు మండారపు వీర్రాజు, ప్రగడ చక్రి, ఆకుల శ్రీను, నాగవరపు త్రిమూర్తులు, సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల పీఈటీలు, గ్రామ సచివాలయాల క్రీడాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- మహిళా సంఘాలకు ఆసరా నమూనా చెక్కు అందజేత
- అనపర్తి మండలంలో 1,304 సంఘాలకు రూ.11.77 కోట్ల విడుదల



మహిళలకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: మహిళా సాధికారతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పొలమూరు, మహేంద్రవాడ, అనపర్తి, కొప్పవరం, కుతుకులూరు గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తేతలి రామిరెడ్డి, మంగాయ్యమ్మ కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగనన్న పాలనలో రాష్ట్రంలో ప్రతి ఇంటా, ప్రతి రోజు పండగ వాతావరణమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. నాలుగో విడత ఆసరా ఆర్థిక సాయంలో భాగంగా మండల పరిధిలో 1,304 సంఘాలకు మంజూరైన రూ.11,77,15,405 ఆర్థిక సాయం నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు పులగం బుల్లిరెడ్డి, కర్రి దాసు, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకుడు సత్తి రామారెడ్డి, రాష్ట్ర రెడ్డి, భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్లు సత్తి రామకృష్ణారెడ్డి, షణ్ముఖి చిట్టిరాజు, వైఎస్సార్ సీపీ రంగంపేట ఇన్‌చార్జి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు విజయకుమారి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విశ్వ విద్యాలయం విద్యార్థులు

రంగంపేట: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం బాపట్ల కళాశాలకు చెందిన రావెప్ విద్యార్థినులు జాతీయ సేవా పథకంలో భాగంగా బుధవారం వడిశలేరు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు వచ్చి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. దీనిలో ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ సువర్ణలత వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయురాలు ఇందుమతి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షణే లక్ష్యం



మర్రిపూడిలో రోగులకు మందుల కిట్లు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

రంగంపేట: పేదల ఆరోగ్య రక్షణ కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారని ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి అన్నారు. మర్రిపూడి గ్రామంలో సర్పంచ్ వేము మాధవి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు కె.చిన్నారావు, కె.సాయి తేజస్వీరెడ్డి, సార్వసుమన తదితరులు 411 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. జెడ్పీకో-ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, అనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ కన్వీనర్ వేము చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి బి.గౌరీ శాంతి, సచివాలయ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు అందరి బాధ్యత



సీతానగరంలో ర్యాలీ చేస్తున్న తహసీల్దార్ కృష్ణారావు తదితరులు

సీతానగరం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో హెచ్ఎం ఎం.వీరభద్రరావు అధ్యక్షతన విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ పాగిరి కృష్ణారావు, ఎంఈఓలు కె.స్వామినాయక్, టి.ముత్యాలు హాజరై మాట్లాడుతూ ఓటు హక్కు మన అందరి బాధ్యత అన్నారు. ఇదే నినాదంతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాచరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు కె.సతీష్‌బాబు, ఉమాదేవి, రాజేష్, సీఆర్‌పీ బేగం పాల్గొన్నారు. బొబ్బిల్లంక జెడ్పీ హైస్కూల్‌లో డ్రాయింగ్ ఉపాధ్యాయురాలు టి.మాచారమ్మ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు బుంగ పూజిత, సూరంపూడి వైష్ణవి జాతీయ ఓటర్ల దినోత్సవం లోగోను ముగ్గు రూపంలో వేశారు. హెచ్ఎం కోలా సత్యనారాయణ, ఉపాధ్యాయుడు ఉల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజానగరం: రాజానగరం, దివాన్‌చెరువు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో వార్షిక మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదు. బుధవారం ఈ విషయాన్ని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్‌వర్మ ఓ ప్రకటనలో తెలిపారు. దీనివల్ల దివాన్‌చెరువు, పాలచర్ల, శ్రీరామపురం, రాజానగరం, తూర్పుగానుగూడెం, పల్లకడియం, రామస్వామిపేట, జ్ఞానజగతి, రంగంపేట మండలం ఎస్టీరాజాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

హైస్కూల్ తనిఖీ



విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ అబ్రహం

బిక్కవోలు: స్థానిక ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం పాఠశాలలో విద్యార్థుల ప్రగతి, ట్యాబ్‌ల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు ముఖ్యమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మధ్యాహ్నం భోజనం చేసేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి ట్యాబ్ ఉపయోగించేలా సూచించాలన్నారు. రానున్న పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో తీసుకోవాలసి జాగ్రత్తలు వివరించారు. ఆయనతో పాఠశాల హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు జంగా సత్య ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నేడు రంగంపేటలో ఎంపీ, ఎమ్మెల్యేల పర్యటన

రంగంపేట: రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గురువారం గ్రామంలో పర్యటించనున్నట్టు మండల పంచాయతీరాజ్ జేఈ కె.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పాలాటి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ రంగంపేటలో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని వారు ప్రారంభిస్తారని, ఆసర పథకంలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న నగదు చెక్కును అందిస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని వారు కోరారు.

క్రీడల అభ్యున్నతికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ప్రభుత్వం క్రీడల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసి వారిలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్.కృష్ణనాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారా కుమారి, శాప్ డైరెక్టర్ గుబ్బల అలేఖ్య లాజర్‌బాబు, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, రాష్ట్ర రెడ్డి, భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్లు సత్తి రామకృష్ణారెడ్డి, షణ్ముఖి చిట్టిరాజు, ఎంపీటీసీ కొండేటి భీమేష్, ఉపసర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోనాల సత్యనారాయణ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కులగణన సమర్థవంతంగా చేపట్టాలి

ఈఓపీఆర్డీ సత్యనారాయణరెడ్డి



పెదపూడిలో సర్వేను పరిశీలిస్తున్న సత్యనారాయణరెడ్డి

పెదపూడి: గ్రామాల్లో కులగణన సర్వే సమర్థవంతంగా చేపట్టాలని ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న కులగణన సర్వేను ఆయన పెదపూడి, కరకుదురు, రామేశ్వరం గ్రామాల్లో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న ప్రారంభించిన కులగణన సర్వే ముమ్మరంగా జరుగుతోందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్ట లేని బృహత్తర కార్యక్రమానికి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ శ్రీకారం చుట్టిందన్నారు. తొలి దశలో గ్రామ సచివాలయం ఉగ్యోగి, వలంటీర్ ఇంటింటా సర్వే చేస్తున్నారన్నారు. ఈ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వివరాలు రెండో దశలో గ్రామ సచివాలయాల్లో నమోదు చేసుకోవచ్చన్నారు. మండలంలో సుమారు 18,580 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 5184 కుటుంబాలు సర్వే పూర్తి చేశారన్నారు. ఈ సర్వేను సకాలంలో బాధ్యతగా పూర్తి చేయాలని సర్వే బృందాలకు ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు మన్యం శ్రీనివాసు చౌదరి, బి.ప్రసన్నకుమార్, అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

మధురపూడి/ రాజానగరం: కోరుకొండ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి బుధవారం పరామర్శించారు. అలాగే రాజానగరం మండలం సంపత్ నగరంలో చిక్కాల వెంకట్రావు, అంకం సత్యనారాయణ, బొర్రా సూర్యారావు తదితర కుటుంబాలను ఆమె పరామర్శించారు.

ఎంపీటీసీ మాజీ సభ్యుడి మృతి

మధురపూడి: కోరుకొండ ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొచ్చెర్ల చక్రపాణి మృతి చెందారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.